# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 509 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, శుక్రవారం.07 .11.2025 పేజీలు : 6 వెల : రూ.4






నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి

















## ప్రధాని మోదీని కలిసిన టీమ్ ఇండియా మహిళా ఛాంపియన్లు



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 6**

వన్డే ప్రపంచకప్ గెలిచిన టీమ్‌ఇండియా మహిళా జట్టు సభ్యులకు ప్రధాని నరేంద్ర మోదీ తన నివాసంలో ఆతిథ్యం ఇచ్చారు. జట్టు సభ్యులను అభినందించారు. వరుసగా మూడు ఓటముల తర్వాత టీమ్‌ఇండియా అద్భుతమైన పునరాగమనం చేసిందని ఈ సందర్భంగా ప్రధాని కొనియాడారు.

## ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కు ఘనస్వాగతం

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్**

నవంబర్ 6 ఒంగోలు వద్ద మంత్రి నారా లోకేష్ కు స్వాగతం పలికిన పార్టీ నాయకులు, కార్యకర్తలు టంగుటూరు టోల్ గేట్ వద్ద ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికిన పార్టీ నాయకులు, కార్యకర్తలు కందుకూరు నియోజకవర్గం తెట్టు వద్ద ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలు భారీ గజమాలతో మంత్రి లోకేష్ కు ఘనస్వాగతం పలికిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండాలు, పుష్పగుచ్ఛాలు, జై తెలుగుదేశం నినాదాలతో మంత్రి లోకేష్ కు స్వాగతం



ప్రజలు, కార్యకర్తల నుంచి అర్జీలు స్వీకరించిన మంత్రి లోకేష్‌ప్రతిఒక్కరిని ఆప్యాయంగా పలకరించి, ఫోటోలు దిగుతూ ముందుకు సాగిన మంత్రి నారా లోకేష్ మరికాసేపట్లో నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం దగదర్తిలో రాష్ట్ర ఆగ్రోస్ కార్పోరేషన్ ఛైర్మన్ దివంగత మాలేపాటి సుబ్బానాయుడు నివాసానికి వెళ్లనున్న మంత్రి లోకేష్ మాలేపాటి సుబ్బానాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించనున్న మంత్రి లోకేష్

## ఏపీ రాష్ట్రంలో 2 కొత్త జిల్లాలు?




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 6**

రాష్ట్రంలో కొత్తగా 2 జిల్లాల ఏర్పాటుకు మంత్రివర్గ ఉపసంఘం సానుకూలత వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రకాశం జిల్లాలో ఉన్న మార్కాపురం, అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె కేంద్రాలుగా జిల్లాలు ఏర్పాటు కానున్నట్లు సమాచారం. అలాగే నక్కపల్లి, అద్దంకి, మడకశిర, బనగానపల్లె, పీలేరు, అవనిగడ్డ, గిద్దలూరు పట్టణాలను రెవెన్యూ డివిజన్లుగా మార్చేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో డేటా ఆధారిత పాలనపై సదస్సు

**అమరావతి నివాస్ న్యూస్**

నవంబర్ 6 సదస్సుకు హాజరైన మంత్రులు, కార్యదర్శులు, హెచ్ఓడీలు...వీడియో కాన్ఫరెన్సు ద్వారా హాజరైన జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు.

డేటా ఆధారిత పాలనపై సదస్సును ఉద్దేశించి ప్రసంగించిన ముఖ్యమంత్రి చంద్రబబాబు

దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలి

అదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలను రూపొందించాం.

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నదే అధికారులు, ప్రజాప్రతినిధుల ప్రాధాన్యత కావాలి

గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చుకుని సమర్ధంగా ఆ విభాగాన్ని వినియోగించుకుందాం

అంతా కలిసి కట్టుగా పనిచేసి ఇటీవల వచ్చిన తుఫాన్‌ను టెక్నాలజీ వినియోగంతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని బాగా తగ్గించగలిగాం

రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగాం.

డేటా ఆధారిత పాలన అనేది




ఇప్పుడు అత్యంత కీలకమైన అంశంగా మారింది.

క్వాంటం కంప్యూటర్‌ను వచ్చే జనవరి నుంచే అమరావతిలో ప్రారంభించబోతున్నాం

సీఎఫ్ఎంఎస్ వ్యవస్థ ద్వారా సమర్థంగా వనరుల్ని వినియోగించగలుగుతున్నాం

గత ప్రభుత్వ చేసిన విధ్వంసాన్ని చక్కదిద్దుతూ ఉన్న సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం

2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని కోరుతున్నాను

నెలలవారీ, త్రైమాసిక లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఫలితాలను సాధించాలని సూచిస్తున్నాను

నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగానే ప్రభుత్వం పౌరసేవలు అందించాల్సి ఉంది

ప్రతీ నియోజకవర్గానికీ ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్ ఫోర్సు ఏర్పాటు చేసి విజన్ ప్లాన్ అమలు చేస్తాం.

ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ఆయా శాఖలకు అప్పగిస్తున్నాం

దానికి అనుగుణంగానే నిర్ణయాలు వేగంగా తీసుకోవాల్సి ఉంటుంది.

## తన్నీరు సత్యనారాయణ దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

### జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్ కిషోర్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 6**

గురువారంరోజు హైదరాబాద్ లోని నార్సింగి ఓం కన్వెన్షన్ నందు జరిగిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ దశదినకర్మ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.బి ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు ఉన్నారుబి

## వన్ విజన్-వన్ డైరెక్షన్

అమరావతి బ్యూరో : 'వన్ విజన్– వన్ డైరక్షన్' అన్నదే తమ ప్రభుత్వ విధానమని, దానికి అనుగుణంగా అధికార యంత్రాంగం పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయడు అన్నారు. రాష్ట్ర సచివాలయంలో డేటా ఆధారిత పాలనపై గురువారం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ సింగిల్ టీమ్, సింగిల్ అప్రోచ్, సింగిల్ థీమ్‌తో అంతా పని చేద్దామన్నారు. గ్రామ సచివాలయాలను విజన్ యూనిట్‌లుగా మార్చుకుని, సమర్ధవంతంగా వాటిని వినియోగించుకోవాలని అన్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ దిశగా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలన్నారు. ప్రస్తుతం డేటా ఆధారిత పాలన అత్యంత కీలకంగా మారిందన్నారు. ప్రతి నియోజకవర్గానికి ఒక సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి విజన్ ప్లాన్ అమలు చేస్తామన్నారు.

## విజయవాడ నకిలీ మద్యం కేసు నిందితులకు రిమాండ్ పొడిగింపు.




**విజయవాడ నివాస్ న్యూస్ నవంబర్ 6**

నిందితుల రిమాండ్ ఈ నెల 13 వరకు పొడిగించిన ఎక్సైజ్ కోర్టు. నిందితులను వర్చువల్‌గా న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చిన పోలీసులు.

# రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078 97058 52875


# ఇంజనీరింగ్ కళాశాలల బకాయిలను విడుదల చేయాలి ,

కమిటిలతో కాలయాపన చేయకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి , ఇంజినీరింగ్ కళాశాలల బకాయిలు వెంటనే విడుదల చేయాలి – తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ డిమాండ్. దామాల సత్యం,



**నివాస్ న్యూస్ ప్రతినిధి నవంబర్ 5:**

రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలలకు ప్రభుత్వం విడుదల చేయని బకాయిలను తక్షణం చెల్లించాలని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. గత కొన్ని సంవత్సరాలుగా రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుతో సుమారు ?5 వేల కోట్లు నిల్వలో ఉన్నాయని, దీని వలన కాలేజీలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల్ల సత్యనారాయణ తెలిపారు. ప్రభుత్వం వాయిదా వేస్తూ వస్తున్న రీయింబర్స్‌మెంట్ బకాయిలు కారణంగా, అనేక కాలేజీల్లో ల్యాబ్ ఫెసిలిటీస్, బస్సులు, హాస్టల్ సదుపాయాలు సరిగ్గా నిర్వహించలేక విద్యార్థులు కష్టాలు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. వెంటనే బకాయిలను విడుదల చేయకపోతే విద్యార్థులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తు పట్ల ప్రభుత్వం సానుభూతితో వ్యవహరించి, ఇంజినీరింగ్ కళాశాలలకు రూ.5 వేల కోట్లు తక్షణం విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# పనిచేసే చోట వేధిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు షి టీమ్ పోలీసులు




నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. ఉట్కూర్ మండలంలోని విజయ కాటన్ ఇండస్ట్రీస్ వద్ద పనిచేస్తున్న కూలీలకు నారాయణపేట జిల్లా షీ టీమ్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్ పోలీసులు బాలరాజు మాట్లాడుతూ..పని చేసే చోట మహిళలను ఎవరైనా వేధింపులు, అశ్లీల వ్యాఖ్యలు, బెదిరింపులు, అనుచిత ప్రవర్తన చేసినా భయపడకుండా వెంటనే నారాయణపేట షి టీమ్ 8712670398 పోలీసులకు సమాచారం ఇవ్వాలి అని సూచించారు. మహిళల భద్రత, గౌరవం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన షీ టీమ్, డయల్ 100, 112 నంబర్లు ఎప్పుడూ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే ఉద్యోగస్త మహిళలు తమ హక్కుల గురించి తెలుసుకోవాలని, వేధింపులు ఎదురైతే న్యాయపరంగా రక్షణ పొందే మార్గాలు ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు జ్యోతి, కవిత,ప్రజలు, కూలీలు, యువకులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ రమేష్ బాబుకు మాతృవియోగం

## నిమ్మరాజు పరామర్శ



గుంటూరు, నవంబర్ 6: పెదనందిపాడు కేంద్రంగా విశాలాంధ్ర దినపత్రికకు సుదీర్ఘకాలం విలేకరిగా పనిచేసిన ముసునూరు రమేష్ బాబుకు మాతృవియోగం సంభవించింది. గుంటూరులోని స్వగృహంలో భరతమాత సుశీల (93) బుధవారం ఉదయం కన్నుమూయగా, సాయంత్రం అంత్యక్రియలు జరిగాయి. రమేష్ బాబు తండ్రి విశ్రాంత ఉపాధ్యాయులు వీర రాఘవయ్య (99) సరిగ్గా 6 నెలల క్రితమే పరమపదించారు. ఉమ్మడి గుంటూరు జిల్లా రైతు సంఘం కార్యదర్శిగా పనిచేసిన రమేష్ బాబు, ప్రస్తుతం సత్తెనపల్లి నియోజకవర్గానికి సిపిఐ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు. వీరి కుటుంబానికి సన్నిహితుడైన సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు గురువారం వారి నివాస గృహానికి వెళ్లి, ఆరు మాసాల్లోనే తల్లిదండ్రులను కోల్పోయి విషాదంలో వున్న రమేష్ బాబును పరామర్శించి, ఓదార్చారు.

# ముస్లింలు 'ఆశ' స్కాలర్ షిప్ లను సద్వినియోగం చేసుకోవాలి



**నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ:**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ వారు అందిస్తున్న "ఆశ" స్కాలర్ షిప్ లను అర్హులైన ముస్లిం విధ్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ. యాకూబ్ పాషా గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు రూ.15 వేలు, డిగ్రీ విద్యార్థులకు 75 వేలు, పీజీ విద్యార్థులకు 2,50,000, ఐఐటి విద్యార్థులకు 2లక్షలు, ఐఐఎం విద్యార్థులకు 5 లక్షలు, వైద్య విధ్యార్థులకు 4,50,000 చొప్పున, విదేశాలలో చదువుతున్న వారికి 20 లక్షలు సంవత్సరానికి అందజేయటం జరుగుతుందన్నారు. విద్యార్థులు గత సంవత్సరంలో సాధించిన పరీక్షా ఫలితాల్లో 75 శాతం మార్కులు పొంది, కుటుంబ వార్షిక ఆదాయం 3 లక్షల నుండి 6 లక్షల లోపు కలిగిన భారతీయ విద్యార్థులందరికి ఈ స్కాలర్షిప్ లు పొందటానికి అర్హులన్నారు. అర్హత, ఆసక్తి కల విద్యార్థులు ఈ నెల 15 వ తేదీ లోపు www.sbifashascholarship.org/ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఎస్ బిఐఎఫ్ఏస్కాలర్షిప్.ఒ ఆర్ జి సైట్ నందు తమ మార్కుల జాబితా, ఆధార్,ఫీజులు చెల్లించిన రశీదు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, బ్యాంకు పాస్ పుస్తకం ఫోటోతో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాల కొరకు 8520860785, 8886934260, నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

# నల్గొండ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం




**నల్గొండ,నివాస్ న్యూస్ నవంబర్ 06**

ఫస్టియర్ విద్యార్థులను ర్యాగింగ్ చేసిన సెకండియర్ విద్యార్థులు గత నెల 31వ తేదీన హాస్టల్‌లో జూనియర్స్‌పై ర్యాగింగ్‌కు పాల్పడిన సెకండియర్ మెడికల్ స్టూడెంట్స్ బాధిత విద్యార్థులు ఫిర్యాదు చేసినా పట్టించుకొని ప్రిన్సిపాల్, హాస్టల్ వార్డెన్ దీంతో తమపైనే ఫిర్యాదు చేస్తారా అని 4వ తేదీన మళ్ళీ ర్యాగింగ్ చేసిన సెకండియర్ విద్యార్థులు ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన.

# అవినీతి ఫిర్యాదుల కోసం ఆంధ్రప్రదేశ్ అవినీతి నిరోధక బ్యూరో (ACB)ని సంప్రదించండి:




టోల్ ఫ్రీ నంబర్: 1064?వాట్సాప్: 8333995858?ఈమెయిల్: dg_acb@ap.gov.in

జిల్లాల వారీగా ACB సంప్రదింపు వివరాలు:

కర్నూలు: డిఎస్పీ, నర్సింగ్ రావు పేట, ఫోన్: 08518-273783, సెల్: 9440446178

అనంతపురం: డిఎస్పీ, శ్రీసదన్, సంగమేష్ నగర్, ఫోన్: 08554-274170, సెల్: 9440446181

నెల్లూరు: డిఎస్పీ, కొండ బాలరామ్ రెడ్డి స్ట్రీట్, ఫోన్: 0861-2331833, సెల్: 9440446184

ఒంగోలు: డిఎస్పీ, CRP క్వార్టర్స్, ఫోన్: 08592-232300, సెల్: 9440446189

తిరుపతి: డిఎస్పీ, రాఘవేంద్ర నగర్, ఫోన్: 08772-220252, సెల్: 9440446190

కడప: డిఎస్పీ, మారుతినగర్, ఫోన్: 08562-244637, సెల్: 9440446191

తూర్పు గోదావరి (రాజమండ్రి): డిఎస్పీ, తిలక్ రోడ్, ఫోన్: 0883-2467833, సెల్: 9440446160

కాకినాడ: డిఎస్పీ, నాగమల్లి తోట జంక్షన్, ఫోన్: 0884-2342785, సెల్: 9440446161

ఏలూరు (పశ్చిమ గోదావరి): డిఎస్పీ, సెయింట్ జేవియర్ నగర్, ఫోన్: 0881-2232017, సెల్: 9440446157

కృష్ణా (విజయవాడ): డిఎస్పీ, సిద్ధార్థనగర్, ఫోన్: 0866-2474140, సెల్: 9440446164

# జాతీయస్థాయి ఫూటింగ్ బాల్ పోటీలకు పాలమూరు బిడ్డలు.



నివాస్ న్యూస్ ప్రతినిధి. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు లో సెప్టెంబర్ 22 నుండి 24 వరకు జరిగిన 44వ జూనియర్ ఘూటింగ్ బాల్ బాల బాలికల క్రీడల్లో నారాయణపేట జిల్లా , మహబూబ్నగర్ జిల్లా నుండి బాలబాలికలు జట్లు పాల్గొని, అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి జాతీయస్థాయి ఘూటింగ్ బాల్ క్రీడలకు కే. శివకుమార్ కర్ని దీపిక మక్తల్ స్రవంతి మహబూబ్నగర్ ఎంపికై, తెలంగాణ జట్టు తరఫున ఆడడానికి ఈ నెల 7 నుండి 10 వరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర ఘజియాబాద్ లో జరుగు జాతీయ స్థాయి ఘూటింగ్ బాల్ క్రీడలకు ఈనెల 5 న వరంగల్ నుండి తరలి వెళ్లినట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం తెలిపారు. తెలంగాణ ఘూటింగ్ బాల్ బాల బాలికల జట్లకు 24 మందికి స్పోర్ట్స్ కిట్, క్రీడా దుస్తులను ఈ నెల 5 న వరంగల్ రైల్వేస్టేషన్లో రాష్ట్ర ఘూటింగ్ బాల్ ఉపాధ్యక్షులు బి.గోపాలం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్. ఐలయ్య క్రీడా దుస్తులను అందజేసి వారిని అభినందించి ,జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. జాతీయ స్థాయి ఘూటింగ్ బాల్ క్రీడలకుఎంపికైన ,తెలంగాణ ఘూటింగ్ బాల్ బాలబాలికల జట్లను రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎం. శ్రీనివాసులు, సిహెచ్. ఐలయ్య, ఉపాధ్యక్షుడు బి.గోపాలం అభినందించారు. జాతీయస్థాయి ఘూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన ఆయా పాఠశాలల పీడీలు రజిని, బీ.రూప, లావణ్య, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్య ఆంజనేయులు, ఎస్. రమేష్ అభినందించారు. ఈ తెలంగాణ ఘూటింగ్ బాల్ బాలికల జట్టు కోచ్గా జి. శిరీష , బాలుర జట్టు కోచ్ గా బి .పవన్ కుమార్ వ్యవహరిస్తారని బి.గోపాలం తెలిపారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో మంత్రి వాకిటి శ్రీహరి సతీమణి లలిత



నివాస్ న్యూస్ ప్రతినిధి. హైదరాబాద్. జూబ్లీహిల్స్ నియోజకవర్గ లో ని యూసఫ్ గూడ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సతీమణి లలిత. డివిజన్లోని ఇంటింటికి తిరుగుతూ నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. జూబ్లీహిల్స్ అంటే ఏదో సంపన్నులు ఉండే ప్రదేశం అనుకున్నాను కానీ వాస్తవ పరిస్థితులు చూస్తే అందుకు భిన్నంగా ఉన్నాయన్నారు. మేం పుట్టి పెరిగిన పల్లెటూర్ల కంటే ఘోరంగా ఇక్కడ పరిస్థితులు ఉన్నాయన్నారు. ఇక్కడి బస్తీలలో చెత్తాచెదారంతో అపరిశుభ్ర వాతావరణం తాండవిస్తుందని తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థ అయితే అధ్వానంగా ఉందన్నారు. గత పది ఏళ్ళు టిఆర్ఎస్ అధికారంలో ఉండి కూడా ఈ జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే తప్ప అభివృద్ధి జరగదని తెలిపారు. మహిళలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో ఒక్క మహిళకు కూడా మంత్రి పదవి ఇవ్వలేదని, కానీ ఇప్పుడు మహిళలను మంత్రులుగా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున ఇక్కడి ఓటర్లు వివేకంతో ఆలోచించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. నవీన్ యాదవ్ మన ఇంట్లోఒక తమ్ముడిలాగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాడని లలిత తెలిపారు. యూసఫ్ గూడ డివిజన్లోని బస్తీలలో ఇంటింటికి తిరుగుతూ ఆడబిడ్డలకు బొట్టు పెట్టి నవీన్ యాదవ్ ని ఆశీర్వదించాలని లలిత కోరారు. ఈ కార్యక్రమంలో వాకిటి శ్రీహరి సతీమణి లలిత తో పాటుమంత్రి కొండా సురేఖ మాజీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, నవీన్ యాదవ్ భార్య వర్ష, మంత్రి పొన్నంప్రభాకర్ సతీమణి మంజుల,కాంగ్రెస్ నాయకురాలు ఇందిరా శోభన్ తదితర మహిళా నాయకులు పాల్గొన్నారు.

# 6 కోట్ల గోతాలు సిద్ధం జనవరి నుండి గోధుమపిండి పంపిణీ ఖరీఫ్ సీజన్‌కు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్**




నవంబర్ 624 గంటల్లోపే ధాన్యం అమ్మిన రైతు ఖాతాలో నగదు జమ ప్రతి రోజు నాలుగు స్లాట్స్ ద్వారా నగదు జమ జనవరి నుండి గోధుమపిండి పంపిణీ దీపం పథకం కింద 90 లక్షల లబ్ధిదారులు గ్యాస్ సిలిండర్లు పొందారు మూడో విడత ఈ నెల 30 వరకు కొనసాగుతుంది ఇప్పటివరకు స్మార్ట్ కార్డులు 92% పంపిణీ పూర్తి పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో మొంథా తూఫాన్ ప్రభావంతో దాదాపు 2 లక్షల 39 వేల 161 కుటుంబాలకు సరుకులు పంపిణీ చేశాం. – రాష్ట్ర ఆహార పౌరసరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

# కృష్ణ మండల స్థాయి పోటీలు




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.కృష్ణ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు టీ సాట్ మరియు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో మండల స్థాయి ఉపన్యాస వ్యాసరచన క్విజ్ పోటీలు మండల విద్యాధికారి నిజాముద్దీన్ అధ్యక్షతన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేశ్ సింగ్, కిశోర్ కుమార్ సమక్షంలో నిర్వహించనైనది.. ఈ పోటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కృష్ణ, గుడెబల్లూర్, ముడుమాల, కున్సి పాఠశాలల 6 నుండి 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా విద్యార్థులంతా చక్కగా పాల్గొని పోటీలలో చక్కని ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయిలోకృష్ణ మండలాన్ని మొదటి స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. ఉపన్యాస పోటీలో మొదటి స్థానంలో గుడెబల్లూర్ పాఠశాల విద్యార్థి సింధు, రెండవ స్థానంలో ముడుమాల విద్యార్థి నర్సిములు. వ్యాసరచన పోటీలో మొదటి స్థానంలో కృష్ణ విద్యార్థి గాయత్రి, రెండవ స్థానంలో ముడుమాల విద్యార్థి వై అమృత. క్విజ్ పోటీలో మొదటి స్థానంలో కృష్ణ విద్యార్థులు, రెండవ స్థానంలో గుడెబల్లూర్ విద్యార్థులు గెలుపొందారు. వీరికి ప్రశంసా పత్రంతో పాటు బహుమతుల ప్రదానం చేశారు. మండల స్థాయిలోగెలుపొందిన వారు 10వ తేదిన నారాయణ జిల్లా స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో జిల్లా నరసిమయ్య శెట్టి జి నాగరాజు తిరుమల రావు దండు శేఖర్ పి రాఘవేంద్ర అనిల్ కుమార్ ఖాసీం అలీ సత్యనారాయణ రెడ్డి తిమ్మప్ప అమీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# మెడికల్ విద్యార్థులకు చట్టాలపై అవగాహన : టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు



**నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**

ర్యాగింగ్ కు పాల్పడితే చట్ట ప్రకారం కట్టిన చర్యలు. డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి. వైద్యులు భవిష్యత్తులో సింపతితో కాకుండా ఎంపతితో వైద్యం చేయాలి. నారాయణపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీలో విద్యార్థులకు డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, యాంటీ ర్యాగింగ్ యాక్ట్, పోక్సో పి ఓ సి ఎస్ ఓ చట్టం మరియు సైబర్ నేరాలు మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించరు ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... విద్యావ్యవస్థలో ర్యాగింగ్ పై నిషేధం ఉందని సీనియర్స్ జూనియర్స్ పట్ల ర్యాగింగ్ కు పాల్పడటం చట్టాన్ని అతిక్రమించి నట్లే అవుతుందని అన్నారు. ఎవరైనా విద్యార్థులు ర్యాగింగ్ లాంటి వికృత చేష్టాలకు పాల్పడితే వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఎవరైనా ఇలాంటి చర్యలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే వైద్యులు భవిష్యత్తులో తమ సేవలను అందించే సమయంలో "సింపతీతో కాకుండా ఎంపతీతో" వైద్యం చేయాలని సూచించారు. రోగుల సమస్యలను అర్థం చేసుకొని, మానవత్వంతో వ్యవహరించడమే ఒక వైద్యునినిజమైన బాధ్యత అని తెలిపారు. అలాగే సమాజంలో మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, వాటిని నియంత్రించడంలో విద్యార్థులు మరియు వైద్యుల పాత్ర ఎంత ముఖ్యమో వివరించారు. ఎన్డీపీఎస్ చట్టం, పోక్సో చట్టం, యాంటీ ర్యాగింగ్ యాక్ట్ వంటి చట్టాల ఉద్దేశ్యాలను విద్యార్థులకు స్పష్టంగా తెలియజేశారు. చట్ట ఉల్లంఘనల పట్ల అవగాహన పెంచడం ద్వారా సమాజంలో సురక్షిత వాతావరణం నెలకొంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఒకవేళ సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. పోలీసు మరియు వైద్య శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రజా సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డా. సంపత్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ డా. కిరణ్ ప్రకాష్, రూరల్ ఎస్సై రాముడు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రెండోవ డివిజన్ లో 50 కేజీల బియ్యం పంపిణీ చేసిన కార్పొరేటర్ లావుడియా రవి నాయక్



**హనుమకొండ జిల్లా నవంబర్ 6 న్యూస్**

ఈరోజు రెండోవ డివిజన్ గుండ్ల సింగారం ఎస్సీ కాలనీలో గత పది రోజుల కిందట కొడకండ్ల ఎలమ్మ మరణించడం జరిగింది వారి కుటుంబానికి 50%ఖ+% బియ్యం పంపిణీ చేసిన రెండోవ డివిజన్ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్, వారి కుటుంబానికి మనోధైర్యం ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో గ్రామ పెద్ద మనుషులు మరియు యూత్ నాయకులు యువకులు పాల్గొనడం జరిగింది

# టాటా ఏఐఏ ఆఫీస్ ప్రారంభించిన కొచ్చర్ల కమలా రాణి

## అభినందనలు శుభాకాంక్షలు తెలిపిన ప్రకృతి ప్రేమికుడు మన్ కి బాత్ రాజశేఖర్, నైనిక రజువా




**నివాస్ న్యూస్ చుంచుపల్లి**

స్థానిక విద్యానగర్ కాలనీలో ప్రకృతి హరిత దీక్షు రాలు, యోగా ట్రైనర్, కైరో ప్రాక్టీసర్ కొచ్చర్ల కమలా రాణి టాటా ఏఐఏ ఆఫీస్‌ను విద్యానగర్‌లో ప్రారంభించారు. ఈ శుభ సందర్భంలో ఆమెను ఘనంగా సన్మానించిన ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపకులు,మన్ కీ బాత్ కె.ఎన్.రాజశేఖర్ మరియు ప్రకృతి హరిత దీక్షు రాలు నైనిక రజువా. అదేవిధంగా కమలా రాణి కు పచ్చని మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్రస్థాయి హాకీ క్రీడలకు జడ్పీహెచ్ఎస్ సుజాత నగర్ విద్యార్థులు ఎంపిక




**నివాస్ న్యూస్ సుజాతనగర్**

త్వరలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి హాకీ క్రీడలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన సెలెక్షన్ లో జడ్పీహెచ్ఎస్ సుజాత నగర్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయ సిబ్బంది మరియు హాకీ కోచ్ ఇమామ్ అభినందనలు తెలిపారు. ఈ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో రాణించాలని పాఠశాల హెచ్ ఎం ఆకాంక్షించారు

# యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఫౌండేషన్ వారి మెగా రక్తదాన శిబిర పోస్టర్ ఆవిష్కరణ.

## సమాజ సేవ చేయుట ఓ ప్యాషన్గా అలవాటు చేసుకోవాలి : ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్




**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఫౌండేషన్ వారి మెగా రక్తదాన శిబిర పోస్టర్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఈ నెల 9 ఆదివారం న సింగరేణి హై స్కూల్, కొత్తగూడెం యందు జరుగబోయే రక్తదాన శిబిరంలో యువత పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేయాలని, సమాజ సేవ చేయుట ఓ ప్యాషన్ గా అలవాటు చేసుకోవాలని, మంచి పనులు చేసే వారికి ఎల్లప్పుడు సహాయ సహకారాలను అందిస్తామని తెలిపారు. ఇలాగే సేవలను కొనసాగించాలని ఫౌండేషన్ అధ్యక్షుడు బాలు ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు లగడపాటి రమేష్ చంద్, సభ్యులు రాజేష్, జుబ్బు పాల్గొన్నారు.

# వాస్తవ సాగుదారులనే నమోదు చేయాలి

అమరావతి బ్యూరో : తుపాను పంట నష్టం వివరాల నమోదులో వాస్తవ సాగుదారులను నమోదు చేయాలని, పంట నష్టం అంచనాకు గడువు పెంచాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ క్రాప్ నమోదు యాప్‌కు ఎడిట్ ఆప్షన్ ఇచ్చి వాస్తవ సాగుదారులైన రైతులను నమోదు చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వై.రాధాకృష్ణ, ఎం.హరిబాబులు గురువారం ఒక ప్రకటనలో కోరారు. మొంథా తుపాను వల్ల ఆస్తి నష్టం పెద్దగా జరగకపోయినా పంట నష్టం అధికంగా జరిగిందన్నారు. పత్తి, మిర్చి, అరటి, బొప్పాయి వంటి తోటలు, కూరగాయల సాగు చేసే రైతులు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. అయినప్పటికీ నష్టపోయిన కౌలు రైతుల పేర్లు నమోదు చేయడంలో అన్యాయం జరిగిందన్నారు. పాలకుల దుర్మార్గపు నిర్ణయాల వల్ల కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందలేదని, గుర్తింపు కార్డులు లేని కౌలు రైతుల పేర్లను ఈ క్రాప్‌లో నమోదు చేయడం లేదన్నారు.

# ఏజెన్సీలో ప్రత్యేక చట్టం తీసుకురావాలి:ఏటిఏ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. సత్యనారాయణ



**నివాస్ న్యూస్ అశ్వరావుపేట**

అశ్వరావుపేట మండల ఏటిఏ శాఖ ఆధ్వర్యంలో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ సభ్యత్వ నమోదు మరియు జనరల్ ఫండ్ సేకరణ కార్యక్రమం భాగంగా మండలంలోని పాఠశాలలను సందర్శించారు.అనంతరం ఏహెచ్‌హెచ్ఎస్ పాఠశాలలో జరిగిన సమావేశంలో భద్రాద్రి జిల్లా ఏటిఏ ప్రధాన కార్యదర్శి నానమాద్రి సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ.. ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లో ఉద్యోగ నియామకాల కొరకు ప్రత్యేక చట్టం అవసరమని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ1986,2020ను అనుసరించి ఐదవ షెడ్యూల్ పేరా (2) ప్రకారం లోకల్ క్యాడర్‌లో ఆదివాసులకు ఉద్యోగ అవకాశాల కల్పనకు ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి ప్రత్యేక చట్టం రూపకల్పన జరగాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణలో మొత్తం 610 మండలాల్లో కేవలం 50 మండలాలు మాత్రమే ఏజెన్సీ ప్రాంతంగా ఉన్నాయని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 50% రిజర్వేషన్ మించలేమని తెలిపారు. అందువల్ల ప్రభుత్వం కొత్త జీవో ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. అలాగే గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న గ్రేడ్-II భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల అప్‌గ్రేడేషన్ ప్రక్రియకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని, అప్‌గ్రేడ్ అయిన ఆశ్రమ పాఠశాలలకు ఉపాధ్యాయులు మరియు బోధనేతర సిబ్బంది పోస్టులు మంజూరు చేసి నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాందాస్,సంయుక్త కార్యదర్శి కొర్స చిట్టిబాబు,మండల అధ్యక్షుడు పద్దం రాము,ప్రధాన కార్యదర్శి జారే నాగరాజు,గౌరవ అధ్యక్షుడు తాటి శ్రీనివాసరావు, మండల బాధ్యులు తెల్లం వీరభద్రం, మలకమ్ రాములు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీ మౌన దీక్ష కి ఎల్ హెచ్ పి ఎస్ నంగారా భేరి మద్దతు






**వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

ఈ రోజు స్థానికం గా బీసీ స్టేట్ జాక్ పిలుపు మేరకు ఉమ్మడి వరంగల్ బీసీజాక్ చైర్మెన్. వడ్ల కొండ వేణు గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో తల పెట్టిన మౌన దీక్ష కి ఎల్ హెచ్ పి ఎస్ నంగారా భేరి పూర్తి మద్దతు తెలుపుతుంది. తదనంతరం ఎల్ హెచ్ పి ఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ భనోత్.సునీల్ నాయక్ మాట్లాడుతూ రాబోయే ప్రతి పోరాటం లో బీసీ జాక్ కి పూర్తి స్థాయిలో మద్దతు తెలుపుతూ 42 పర్సంటేజ్ రిజర్వేషన్ బీసీలకు వచ్చే వరకు వాళ్ళు ఏ పిలుపు నిచ్చెన వారి వెనక ఉంటామని చెప్పినారు. టి.ఎస్.పి పార్టీ ప్రెసిడెంట్ బి పి ఎన్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో లు అందరూ ఏకమైన అపుడే తమ 42 పర్సంటేజ్ రిజర్వేషన్ సాధిస్తారని అలాగే ఈ డబ్ల్యూ ఎస్ 10 పర్సంటేజ్ రిజర్వేషన్ ఎలా సాధ్యం అయిందో అలాగే రాజ్యంగాన్నీ సవరణ చేసి అయిన లకు 42 పర్సంటేజ్ రిజర్వేషన్ ఇవ్వాలి దీని మీద కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి అని చెప్పారు ఈ కార్యక్రమంలో నాయకుల తో పాటు ఎల్ హెచ్ పి ఎస్వరంగల్ జిల్లా అధ్యక్షుడు లోక్ నాయక్, గోవిందు నాయక్ తదితరులు పాల్గొన్నారు...

# టీడబ్ల్యూజేఏ హనుమకొండ జిల్లాకమిటీఎన్నికలు అధ్యక్షుడిగా భూక్యా సిద్దు నాయక్ ఏకగ్రీవ ఎన్నిక..






**హనుమకొండ జిల్లా నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టీడబ్ల్యూజేఏ) హనుమకొండ జిల్లా నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హరిత కాకతీయ హోటల్‌లో రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ వెంకట్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జిల్లా కమిటీ ఏర్పడింది. ఈ సందర్భంగా భూక్యా సిద్ధు నాయక్ (టుడే ఫ్రీడమ్) హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.ప్రధాన కార్యదర్శిగా ఇస్లావత్ దేవేందర్ నాయక్ (సాక్షి), కోశాధికారిగా భూక్యా శ్రావణ్ కుమార్ (పబ్లిక్ న్యూస్), ఉపాధ్యక్షుడిగా నూనావత్ శ్రీనివాస్ నాయక్ (పబ్లిక్ న్యూస్), సహాయ కార్యదర్శిగా బాదావత్ ప్రదీప్ నాయక్ను ఎన్నుకున్నారు. అలాగే ఆంగోత్ సుధాకర్, బానోత్ అనిల్ నాయక్, లకావత్ సుమన్ కమిటీ సభ్యులుగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ వెంకట్ నాయక్ మాట్లాడుతూ, "టీడబ్ల్యూజేఏ సంఘం అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలని కోరుకుంటున్నాం" అన్నారు. ఏజెన్సీ, మైదాన ప్రాంతాల గిరిజన జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, వారికి ఇళ్ల స్థలాలు, అక్రిడిటేషన్లు కల్పించేందుకు ప్రభుత్వాన్ని కోరతామని తెలిపారు. గిరిజన జర్నలిస్టులందరికీ హెల్త్ ఇన్సూరెన్స్ అందించే ప్రయత్నం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కో-కన్వీనర్ గుగులోత్ కల్యాణి, రాష్ట్ర నాయకుడు విజయ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు....

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో డేటా ఆధారిత పాలనపై సదస్సు




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 6**

సదస్సుకు హాజరైన మంత్రులు, కార్యదర్శులు, హెచ్ఓడీలు...వీడియో కాన్ఫరెన్సు ద్వారా హాజరైన జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు. బాపట్ల జిల్లా కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,ఎస్పీ ఉమామహేశ్వర్, జె సి.భావన,డి ఆర్ ఓ.జి.గంగాధర్ గౌడ్,సి ఓ పి.ఏ. ఎస్.రాజు,బాపట్ల ఆర్డీ ఓ పి.గ్లోరియా పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ యువజన ప్రధాన కార్యదర్శి,మంత్రి సీతక్క తనయుడు కుంజా సూర్య




**ఏటూరు నాగారం నివాస్ న్యూస్ నవంబర్ 6**

ఏటూరునాగారం మండలం, శంకరాజుపల్లి గ్రామానికి చెందిన అత్కూరి సందీప్ గారు ఇటీవల మృతి చెందగా... ఈ రోజున సందీప్ దశదిన కర్మ కార్యక్రమానికి 50 కేజీల రైస్ స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా అందజేశారు ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డొంగిరి మధుబాబు, గ్రామ కమిటీ అధ్యక్షుడు కొండగొర్ల శ్రీనివాస్,ఆతుకూరి బిక్షపతి, ఆతుకూరి ఎల్లయ్య,ఆతుకూరి శ్రీరాములు,అత్కూరి నేతాజీ ఆత్కూరి రమేష్,వాసంపెల్లి వెంకటేష్,ఆతుకూరి రమేష్,ఆత్కూరి సంజీవ, యూత్ అధ్యక్షుడు తాటి నీలాద్రి,కుమ్మరి నరసింహులు,ఆతుకూరి లక్ష్మయ్య,దుర్గం అర్జున్, గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిహార్ లో తొలిదశ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రారంభం.




**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 6**

సాయంత్రం 6 గంటల వరకు కొనసాగనున్న పోలింగ్.. 18 జిల్లాల్లో 121 సీట్లకు తొలిదశ పోలింగ్. నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్.తొలి విడత ఎన్నికల్లో బరిలో 1,314 మంది అభ్యర్థులు.. 3.75 కోట్ల మంది ఓటర్లు, 45 వేలకు పైగా పోలింగ్ స్టేషన్లు. భద్రతా విధుల్లో 50 వేల మంది పోలీసులు, కేంద్ర బలగాలు.. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్.

## కామారెడ్డి కలెక్టరేట్‌లో నకిలీ ఐఏఎస్ హల్చల్

**కామారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 6**

నేను ఐఏఎస్‌ను.. ఇంచార్జి కలెక్టర్ హెూదాలో వచ్చానంటూ నకిలీ ఉత్తర్వులతో మహిళ హంగామా తనకు ఉద్యోగం వచ్చినట్టు కుటుంబ సభ్యులను నమ్మించేందుకే ఈ విఫల ప్రయత్నమని నిర్ధారించిన పోలీసులు కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఈ నెల 2వ తేది నుండి సెలవులో ఉండగా, ఇంచార్జి కలెక్టర్‌గా నిజామాబాద్ కలెక్టర్‌కు బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వం ఈ నెల 4వ తేదీన కామారెడ్డి కలెక్టరేట్‌కు కారులో వచ్చి, కలెక్టర్ ఛాంబర్ వైపు వెళ్లి, తనను ఇంచార్జి కలెక్టర్‌గా నియమించారని ఉత్తర్వులు చూపించిన హైదరాబాద్ జీడిమెట్లకు చెందిన ఇస్రత్ జహాన్ అనే మహిళ ఉత్తర్వులను ప్రభుత్వానికి పంపించామని, పైనుండి ఆదేశాలు వచ్చాక తమ నిర్ణయం చెబుతామని మహిళకు తెలిపిన అదనపు కలెక్టర్‌కాసేపు ఛాంబర్‌లో కూర్చొని వెళ్లిపోవడంతో, అనుమానంతో పోలీసులకు సమాచారం అందించిన కలెక్టరేట్ సిబ్బంది సీసీ కెమెరాల ఆధారంగా తూప్రాన్ వద్ద మహిళను అదుపులోకి తీసుకుని విచారించగా, 2020 నుండి గ్రూప్స్ పరీక్షలకు ప్రిపేర్ అవుతుందని, ఉద్యోగం వచ్చిందని కుటుంబ సభ్యులను నమ్మించేందుకే ఈ ప్రయత్నం చేసిందని పోలీసుల నిర్ధారణ దీంతో మహిళపై చీటింగ్ కేసు పెట్టి ఆమెను వదిలేసిన పోలీసులు.



## బిమల్లీ తుపాకీ పట్టిన సీపీ సజ్జనార్

### థ్రిల్లింగ్‌గా ఉంటుందంటూ ట్వీట్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 6**

హైదరాబాద్ ఎన్‌కౌంటర్ స్పెషలిస్టుగా పేరొందిన ఐఏఎస్ ఆఫీసర్ వీసీ సజ్జనార్ మళ్లీ తుపాకీ పట్టారు. గురువారం ఉదయం హైదరాబాద్ శివార్లలోని తెలంగాణ పోలీసు అకాడమీకి సీపీ సజ్జనార్ వెళ్లారుబిలి హైదరాబాద్ సిటీ పోలీసు బృందంతో కలిసి ఆయన పిస్టల్‌తో షూటింగ్ ప్రాక్టీస్ చేశారు. షూటింగ్ రేంజ్‌కు వెళ్లడం, లక్ష్యం గురి తప్పకుండా కొట్టడం ఎప్పుడూ గొప్ప అనుభూతిని ఇస్తుందని, బుల్స్ ఐకి గురిపెట్టి కొట్టడం థ్రిల్లింగ్‌గా కూడా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను సీపీ సజ్జనార్ స్వయంగా తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నారు.

## విద్య కోసం వీధుల్లోకి



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ఏథెన్స్ : విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు భారీ నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. " విద్య కోసం వీధుల్లోకి" నినాదంతో రాజధాని ఏథెన్స్‌తోపాటు దేశవ్యాప్తంగా 40 నగరాల్లో గురువారం ర్యాలీలు నిర్వహించారు. ఏథెన్స్‌లో లక్షల మంది విద్యార్థులతో భారీ ప్రదర్శన జరిగింది. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు నిరసనల్లో భాగస్వాములయ్యారు. ఫిబ్రవరిలో ఎన్నికైన దేశ అధ్యక్షుడు తసౌలాస్ అమలు చేస్తున్న కార్పొరేట్ విధానాలను వారు వ్యతిరేకిస్తున్నారు. విద్య వస్తువు కాదు, మార్కెట్ ప్రయోజనాలకు బదులుగా సమాజ ప్రయోజనాల కోసం, విజ్ఞానం కోసం చదువు వుండాలని వారు డిమాండ్ చేశారు. పాఠశాలల్లో సిబ్బంది కొరతతో ప్రమాణాలు దిగజారుతున్నాయని, తక్షణమే టీచర్ పోస్టులను భర్తీ చేయాలని కోరుతున్నారు. ఉపాధ్యాయులపై పని ఒత్తిడి పెరిగిపోయిందని, అరకొర వేతనాలతో నెట్టుకొస్తున్నామని మీడియాకు వివరించారు. ప్రభుత్వం అమలు చేసిన సంస్కరణలు విద్యను ఆధునీకరించకపోగా పేదలకు విద్య దూరమైపోయిందని ఉపాధ్యాయ యూనియన్లు విమర్శించాయి. సరిపడా తరగతి గదులు లేవని, భవనాలు శిథిలమైపోయి పనికిరాకుండా పోయాయని, పాఠశాలల విలీనం పేరుతో 10 కిలోమీటర్ల దూరంలోకి పాఠశాలను తరలించారని, దాంతో రవాణా ఖర్చులు పెరిగాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి సంఘాలు ప్రభుత్వ విధానాలను ప్రశ్నించాయి. 'మా విద్య ప్రభుత్వానికి అనవసర ఖర్చు, మా కలలు వారికి ఖర్చు, అందుకే విద్యావసరాలకు నిధులు కేటాయించకూడదని ప్రభుత్వం నిర్ణయించుకుంది. మేము పోరాటాన్ని నేర్చుకున్నాం. విద్య కోసం, మెరుగైన అవసరాలకోసం పోరాటం కొనసాగిస్తామని' విద్యార్థి సంఘాలు ప్రకటించాయి.

## అమరావతి వైసీపీ నేతల వెంట తమ పిల్లల్ని పంపించే విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తం కావాలి.

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్**

నవంబర్ 6(డ్రగ్స్, గంజాయి వ్యాప్తి చేయాలని చూస్తున్న వారి పట్ల అప్రమత్తత అవసరం.. డ్రగ్స్ వద్దు బ్రో నినాదాలతో ప్రభుత్వం అవగాహన కల్పిస్తోంది. జగన్ నేతృత్వంలో వైసీపీ ఇంకా డ్రగ్స్ తీసుకో బ్రో అని ప్రోత్సహిస్తుంది.. విద్యార్థులు, యువత జీవితాలను నాశనం చేయడానికి జగన్ కంకణం కట్టుకున్నారు. డ్రగ్స్ కేసులో అడ్డంగా దొరికిన కొండారెడ్డి నేతృత్వంలో జగన్ శిక్షణ కార్యక్రమాలా?.. కొండారెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేయకుండా అతనితో జగన్ సమావేశాలా? రాష్ట్రంలో డ్రగ్స్ లేకుండా చూసేందుకు మంత్రి లోకేష్ ప్రత్యేక




చొరవ తీసుకున్నారు.. డ్రగ్స్‌కు కేంద్రంగా చేసేందుకే జగన్ విశాఖను రాజధాని చేస్తా అన్నారా?ఆడబిడ్డల్ని కించపరిచేలా సాక్షి మీడియాలో ప్రచారం చేసే కథనాలు దుర్మార్గం. ఆడబిడ్డలపై తప్పుడు రాతలు రాసే వారిపై కేసులు నమోదు చేస్తాం : హెూంమంత్రి వంగలపూడి అనిత

## పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలం రొడ్డవలస వద్ద ప్రమాదం.




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 6**

విశాఖ నుంచి జయపుర వెళ్తున్న ఒడిశా ఆర్టీసీ బస్సు దగ్ధం.ఉదయం 7.45 కు ఆంధ్రా-ఒడిశా ఘాట్‌రోడ్డులో ప్రమాదం.డ్రైవర్ అప్రమత్తతతో బస్సు నిలిపివేయడంతో తప్పిన ప్రాణనష్టం.ఘటనాస్థలికి చేరుకొని బస్సులో మంటలార్పిన అగ్నిమాపక సిబ్బంది.


## గ్రామ సచివాలయాల పేరు మార్చుతున్నాం.




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 6**

ఇకనుండి వీటిని విజన్ యూనిట్స్ గా పిలుస్తాము. సమర్థంగా ప్రజలకు సేవలు అందించే కేంద్రాలుగా రూపొందిస్తాము." - సీఎం శ్రీ నారా చంద్రబాబు నాయుడు

## బిజెపి కీలుబొమ్మగా మారిన ఇసిఐ : వైఎస్ షర్మిల



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అమరావతి బ్యూరో : కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పుడు స్వయం ప్రతిపత్తి సంస్థ కాదని, బిజెపి చేతిలో కీలుబొమ్మగా మారిందని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు. మోడీ మోసం మీద, ఎన్నికల సంఘం దగాపై రాహుల్ గాంధీ హైడ్రోజన్ బాంబు పేల్చారన్నారు. ఈ దొంగ ఓట్లు లేకుంటే కాంగ్రెస్ భారీ మెజారిటీతో గెలిచేది అని చెప్పారు. ఎన్నికల సంఘం తన బాధ్యతను విస్మరించి బిజెపి పక్షాన పనిచేస్తోందని మండిపడ్డారు.ఓటర్ జాబితా, సిసిటివి ఫుటేజ్, డిజిటల్ డేటా వంటి ఆధారాలు ఇవ్వకుండా ఎన్నికల సంఘం దాచి పెడుతోందని తెలిపారు. బిజెపికి ఎన్నికల సంఘం మరో ఆర్‌ఎస్‌ఎస్ వంటి వ్యవస్థ అని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ చేపట్టిన 'ఓట్ చోర్ %-% గద్దీ చోర్' ప్రచారానికి ప్రజలు విశేష స్పందన చూపారని చెప్పారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల నుంచి 17.65 లక్షల మంది ప్రజలు సంతకాలు చేసి ఈ ఉద్యమానికి మద్దతు తెలిపారని వివరించారు. ఈ సంతకాలను డిల్లీకి పంపిస్తున్నామని చెప్పారు.

## సిరీస్ పై పట్టు సాధిస్తారా? ఇవాళ (నవంబర్ 06) ఆసీస్??తో నాలుగో టీ20.. కెప్టెన్ గిల్ పైనే ఫోకస్

**సూపర్ ఫామ్ లో అభిషేక్ శర్మ**

**అర్ష్ దీప్ రాకతో పెగిరిగ బౌలింగ్ బలం**

**మ. 1.45 నుంచి స్టార్ స్పోర్ట్స్‌లో**

**గోల్డ్‌కోస్ట్: ఫామ్ కోల్పోయి ఇబ్బంది పడుతున్న శుభ్‌మన్ గిల్‌పై అందరి ఫోకస్ ఉండగా..**

**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 6**

ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్‌లో ముందంజ వేయాలని టీమిండియా భావిస్తోంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా గురువారం (నవంబర్ 06) జరిగే నాలుగో టీ20లో గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. తొలి పోరు వర్షం కారణంగా అర్ధంతరంగా రద్దవగా.. రెండో మ్యాచ్‌లో ఓటమికి ఇండియా వెంటనే బదులు తీర్చుకుంది. సిరీస్‌లో ఇరు జట్లు చెరో విజయం సాధించి 1ి1తో సమంగా నిలవడంతో గోల్డ్‌కోస్ట్‌లోని కరారా ఓవల్ వేదికగా జరిగే ఈ పోరు కీలకం కానుంది. గత మ్యాచ్‌లో అద్భుతమైన విజయం సాధించడంతో ఇండియా ఆత్మవిశ్వాసంతో ఉంది. ఆ విక్టరీతో మన టీ20 బ్యాటింగ్ డెప్త్ మరోసారి రుజువైంది. యంగ్ ఓపెనర్ అభిషేక్ శర్మ నిలకడగా రాణిస్తూ సిరీస్‌లో 167.16 స్ట్రైక్ రేట్‌తో టాప్ స్కోరర్‌గా ఉన్నాడు. అతని ఫామ్ టీమ్ ప్రధాన బలం. మరోవైపు, గత మ్యాచ్‌లో జట్టులోకి వచ్చిన ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ మెరుపు బ్యాటింగ్‌తో పాటు, బౌలింగ్‌లోనూ రాణించి మ్యాచ్‌ను ఇండియా వైపు తిప్పాడు. అయితే, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఫామ్ మాత్రం ఇండియాను కలవరపెడుతోంది. గత ఆరు ఇంటర్నేషనల్ ఇన్నింగ్స్‌ల్లో గిల్ ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయకపోవడం గమనార్హం. ఈ టూర్‌లో వన్డే సిరీస్ నుంచి అతను వరుసగా 10, 9, 24, 37ి, 5,15 స్కోర్లు మాత్రమే చేసి నిరాశ పరిచాడు. కాన్‌బెరాలో తొలి టీ20లో మాత్రమే కెప్టెన్ సూర్యతో కలిసి కాస్త మెప్పించాడు. గత రెండు ఇన్నింగ్స్‌ల్లో మళ్లీ ఫెయిలైన గిల్ త్వరగా గాడిలో పడాలని మేనేజ్‌మెంట్ కోరుకుంటోంది. ఓవైపు వరల్డ్ నంబర్ వన్ అభిషేక్ అద్భుతంగా ఆడుతుండగా.. మరో ఎండ్‌లో శుభ్‌మన్ తడబాటు వల్ల జట్టుకు శుభారంభాలు లభించడం లేదు. సిరీస్ లో అత్యంత కీలకమైన ఈ పోరులో అయినా తను మెప్పిస్తాడేమో చూడాలి. ఇక, కుల్దీప్ యాదవ్‌ను జట్టు నుంచి రిలీజ్ చేసినా.. పేసర్ అర్ష్‌దీప్ సింగ్ తుది జట్టులోకి రావడంతో బౌలింగ్ కాంబినేషన్ మెరుగైంది. అయితే, శివమ్ దూబే గత మ్యాచ్‌లో (3 ఓవర్లలో 43) ఎక్కువ రన్స్ ఇచ్చుకున్నాడు. ఈ నేపథ్యంలో ఆల్-రౌండర్ కోటాలో గాయం నుంచి కోలుకున్న నితీష్ కుమార్ రెడ్డిని తుది జట్టులోకి తీసుకునే చాన్సుంది.




హెడ్ ఔట్.. మాక్స్‌వెల్ ఇన్

ప్రస్తుతం ఇండియాతో పోరుకంటే ఆస్ట్రేలియా క్రికెట్ వర్గాల్లో యాషెస్ టెస్ట్ సిరీస్‌పైనే ఎక్కువ చర్చ జరుగుతోంది. టెస్ట్ సిరీస్ సన్నద్ధత కోసం డ్యాషింగ్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ ఈ సిరీస్ నుంచి వైదొలగడం ఆసీస్‌కు పెద్ద ఎదురుదెబ్బ. పేసర్ సీన్ అబాట్ కూడా జట్టుకు దూరమయ్యాడు. దీంతో, ఓపెనింగ్ స్థానాన్ని మ్యాట్ షార్ట్ భర్తీ చేసే అవకాశం ఉంది.అయితే, గాయం నుంచి కోలుకున్న స్టార్ ఆల్‌రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్ నాలుగో మ్యాచ్‌కు అందుబాటులో ఉండటం ఆసీస్‌కు బలం. గత మ్యాచ్‌లో అద్భుతంగా ఆడిన టిమ్ డేవిడ్, మార్కస్ స్టోయినిస్ పైనే జట్టు ప్రధానంగా ఆధారపడుతుంది. అబాట్ స్థానంలో లెఫ్టార్మ్ పేసర్ బెన్ ద్వారిషస్ అరంగేట్రం చేసే చాన్సుంది.

పిచ్/వాతావరణం

కరారా ఓవల్‌లో ఇది వరకు రెండు ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు మాత్రమే జరిగాయి. బీబీఎల్‌లో భారీ స్కోర్లు నమోదైన నేపథ్యంలో ఈ పోరులోనూ పరుగుల వర్షం ఆశించొచ్చు. గురువారం వర్ష సూచన లేదు.

తుది జట్లు (అంచనా

ఇండియా: అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్, సూర్యకుమార్ (కెప్టెన్), తిలక్ వర్మ, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, జితేష్ శర్మ ( కీపర్), శివమ్ దూబే/హర్షిత్ రాణా, అర్ష్‌దీప్, వరుణ్ చక్రవర్తి, జస్‌ప్రీత్ బుమ్రా.బి

బిmఆస్ట్రేలియా

మ్యాట్ షార్ట్, మిచెల్ మార్ష్ (కెప్టెన్), జోష్ ఇంగ్లిస్ (కీపర్), టిమ్ డేవిడ్, మిచ్ ఓవెన్, స్టోయినిస్, మాక్స్‌వెల్, జేవియర్ బార్ట్‌లెట్, బెన్ ద్వారిషస్, నేథన్ ఎలీస్, కునెమాన్.

# రెండేళ్లలో కీలక ప్రాజెక్టులు పూర్తి

అమరావతి బ్యూరో : ఉత్తరాంధ్ర జిల్లాల్లోని కీలక ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తిచేసేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాజెక్టులపై గురువారం వెలగపూడి సచివాలయంలో అధికారులు, కాంట్రాక్టు కంపెనీల ప్రతినిధులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదన్నారు. 2014-19 టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబు చేపట్టిన ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పనులను సైతం జగన్ నిలిపేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వాటికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. బిఆర్‌ఆర్ వంశధార, తోటపల్లి, వంశధార నాగావళి లింక్, జంఝావతి రిజర్వాయర్, హీరమండలం లిఫ్ట్, నాగావళి, చంపావతి, మహేంద్రతనయ, తారకరామతీర్థసాగర్, మద్దులవలస రిజర్వాయర్ వంటి కీలక ప్రాజెక్టులను పూర్తి చేసేలా యాక్షన్‌ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తి చేయడం ద్వారా ఉత్తరాంధ్రలో 1.24 లక్షల ఎకరాల కొత్త




ఆయకట్టు సాగులోకి రావడంతోపాటు మరో 2.48 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ సాధ్యమవుతుందని గుర్తించినట్లు తెలిపారు.

# విరుచుకుపడ్డ విపత్తు

శ్రీకాళహస్తి/ కెవిబి పురం (తిరుపతి జిల్లా) : రాయల చెరువుకు గండి పడటంతో గురువారం తెల్లవారు జామున ఐదు గ్రామాలు ఊహించని విపత్తు బారిన పడ్డాయి. ఏం జరిగిందో అర్థం చేసుకునే లోపే చెరువు నీరు ఆ గ్రామాలపై విరుచుకుపడింది. దాదాపుగా ఒక టిఎంసి నీరు ఒక్కసారిగా ముంచెత్తడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పరిగెత్తడం తప్ప ఏం చేయలేని నిస్సహాయ స్థితి ఆగ్రామాల ప్రజలది! తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం ఓల్లూరు సమీపంలోని రాయల చెరువు రిజర్వాయర్ కట్టకు గురువారం తెల్లవారుజామున అనూహ్యంగా గండిపడటంతో నెలకొన్న భయానక స్థితి ఇది! చెరువునీరు శరవేగంగా పాతపాలెం, పాతపాలెం దళితవాడ, పాతపాలెం అరుంధతివాడ, కళత్తూరు, కళత్తూరు హరిజనవాడలపై విరుచుకుపడింది. క్షణాల్లోనే నీటిమట్టం పెరిగిపోవడంతో నిద్రమంచం మీద నుండి లేచిన వారు లేచినట్టు కట్టుబట్టలతో పరుగులు తీశారు. గ్రామాల్లోనే ఉన్న ఎత్తైన ఇంటి డాబాలపైకి ఎక్కి ప్రాణాలు కాపాడుకున్నారు. అయితే, ఈ సంఘటనలో పశు సంపద పెద్ద ఎత్తున మృతి చెందింది. ఆవులు, గేదెలు,మేకలు, గొర్రెల మృతదేహాలు ఎక్కడపడితే అక్కడ కనిపిస్తున్నాయి. పెద్ద ఎత్తున ఆస్తినష్టం కూడా సంభవించింది. మోటారు బైకులు, ఆటోలు, వ్యవసాయ ట్రాక్టర్లు సైతం వరద ప్రవాహంలో కొట్టుకుపోవడం ప్రవాహ తీవ్రతను తెలియజేస్తోంది. తొమ్మిది అడుగుల ఎత్తులో చెరువు నీరు గ్రామాలపైకి దూసుకువచ్చిందని స్థానికులు చెబుతున్నారు. రాయల చెరువు రిజర్వాయర్‌కు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు భారీగా వరద నీరు చేరింది. రిజర్వాయర్ సామర్థ్యం సుమారు ఒక టిఎంసి కాగా, ఆ స్థాయికి నీటి నిల్వలు చేరాయి.

# ఫేక్ పోలీస్ అరెస్ట్

మాజీ మంత్రి కొడాలి నాని అనుచరుడు – గంటా శ్రీనివాసరావు అరెస్ట్



**గుడివాడ నివాస్ న్యూస్ నవంబర్ 6**

పోలీసు యూనిఫామ్ లో సబ్ ఇన్స్పెక్టర్ ని అంటూ... ఓ పూజారిని బెదిరించిన గంటా శ్రీను.. గుడివాడ మండలం మోటూరు గ్రామంలోని గంగానమ్మ దేవస్థానం పూజారిని బెదిరించి, బలవంతంగా ఆలయ తాళాలు లాక్కొని.. ఆలయంలోని బోర్ మోటార్ తీసుకెళ్లగా...బాధితుడు వెంకటరామయ్య ఫిర్యాదు మేరకు ఘంటా శ్రీనివాసరావుపై గుడివాడ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించిన పోలీసులు.

# గుంటూరులో చంద్రబాబు పర్యటన




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 6**

గురువారం గుంటూరులో సీఎం చంద్రబాబు పర్యటన.. ఆచార్య ఎన్జీరంగా 125వ జయంతి ఉత్సవాలతో పాల్గొననున్న సీఎం చంద్రబాబు..


# పల్నాడు వైసీపీ నేత విడదల రజిని పీఏలపై కేసు నమోదు.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 6**

మంత్రిగా ఉన్నప్పుడు ఉద్యోగాల పేరుతో పలువురి నుంచి డబ్బులు వసూలు చేశారంటూ రజిని పీఏలపై ఫిర్యాదు. శ్రీగణేష్, కుమారస్వామి, రామకృష్ణ, శ్రీకాంత్‌రెడ్డిపై కేసు.

# ఏటా 51 మి.మీ వేగంతో కుంగిపోతున్న ఢిల్లీ



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 6**

దేశ రాజధాని ఢిల్లీ అత్యంత వేగంగా కుంగిపోతున్న నగరంగా మారుతోందని తాజా అధ్యయనం వెల్లడించింది. ఏటా 51 మిల్లీమీటర్ల చొప్పున భూమి కుంగిపోతుందని పేర్కొంది. దీనికి ప్రధాన కారణం భూగర్భ జలాలను విచ్చలవిడిగా తోడేయడమేనని శాస్త్రవేత్తలు గుర్తించారు. దీనివల్ల వేలాది భవనాలతో పాటు 17 లక్షల మంది నివాసితులు ప్రమాదంలో పడ్డాయని, రాబోయే 30–50 ఏళ్లలో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని పరిశోధకులు హెచ్చరించారు. ఈ విషయాన్ని ప్రముఖ సైన్స్ జనరల్ 'నేచర్' ప్రచురించింది.

# అంధకారంలో కెజిహెచ్

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

విశాఖ కలెక్టరేట్ : ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రదాయిని కెజిహెచ్‌లో గురువారం సాయంత్రం నుంచి అంధకారం అలుముకుంది. ఆసుపత్రిలోని చాలా విభాగాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. స్త్రీల వార్డులో పరిస్థితి దయనీయంగా మారింది. జనరేటర్లు అక్కడక్కడా పనిచేసినా చికిత్సలు ముందుకు సాగలేదు. సెల్‌ఫోన్ టార్చ్ వెలుగుల్లోనే నర్సులు సేవలు అందించారు. ఉక్కబోతతో రోగులు పడ్డ బాధలు వర్ణనాతీతం. అధికారులు, ప్రభుత్వం నుంచి ప్రత్యామ్నాయ చర్యలు కొరవడ్డాయి. ఈ ఏడాది ఆగస్టులోనూ ఇటువంటి పరిస్థితే ఎదురైంది. ఆసుపత్రి సిఎస్ఆర్ బ్లాక్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆ ఘటన నుంచైనా అధికారులు పాఠాలు నేర్వలేదు.

# హైదరాబాద్ రోడ్డెక్కిన మాగంటి కుటుంబం.



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 6**

మాగంటి మొదటి భార్య మాలినిదేవి వర్సస్ రెండో భార్య సునీత. మీడియా ముందుకు మొదటి భార్య కొడుకు, రెండో భార్య కుమార్తె. లాయర్లతో తహసీల్దార్ దగ్గరకు వచ్చిన రెండు కుటుంబాలు. మాగంటి సునీతపై గోపీనాథ్ తల్లి మహానందకుమారి ఆరోపణలు. కేటీఆర్ వచ్చేదాకా గోపీనాథ్ మృతి గురించి ఎందుకు చెప్పలేదన్న గోపీనాథ్ తల్లి.


# ముఖ్యమంత్రి మర్యాద పూర్వకంగా కలిసిన కిరణ్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 6**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని రామోజీ గ్రూప్ చైర్మన్ /మేనేజింగ్ డైరెక్టర్ సీహెచ్ కిరణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 16న జరగనున్న 'రామోజీ గ్రూప్ ఫౌండేషన్ డే' వేడుకల్లో భాగంగా నిర్వహించే "రామోజీ ఎక్సలెన్స్ అవార్డుల" ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ని ఆహ్వానించారు.

# తిరుమలశ్రీవారి అంగప్రదక్షిణ టోకెన్ల జారీ విధానంలో మార్పు.




**తిరుమల నివాస్ న్యూస్ నవంబర్ 6**

ఎఫ్ ఐ ఎఫ్ ఓ పద్ధతిలో టోకెన్లు కేటాయించాలని టీటీడీ నిర్ణయం. లక్కీ డిప్ విధానాన్ని రద్దు చేసి ఎఫ్ ఐ ఎఫ్ ఓ పద్ధతిలో టోకెన్ల జారీ. 3 నెలల ముందుగానే టోకెన్లు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్న టీటీడీ.

# శుక్రవారం ప్రజలంతా వందేమాతరం గేయం ఆలపించాలికేంద్రం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 6**

వందేమాతరం గేయం రచించి 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలని కేంద్రం నిర్ణయించింది. ఈనెల 7న ఉ.10 గంటలకు దేశ ప్రజలంతా వందేమాతర గేయం ఆలపించాలని కోరింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలంటూ అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. గవర్నర్లు, సీఎంల నేతృత్వంలో విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, వ్యాపారస్థులు ఇందులో పాల్గొనేలా చూడాలని సూచించింది.

# వాషింగ్టన్‌ను గౌరవించాలి

వాషింగ్టన్ : న్యూయార్క్ మేయర్‌గా ఎన్నికైన జోహ్రాన్ మమ్దానీకి సాయపడేందుకు సిద్ధమేనని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చెప్పారు. తన బాధ్యతల నిర్వహణలో విజయం సాధించాలంటే ఆయన వాషింగ్టన్‌ను గౌరవించక తప్పదని హెచ్చరించారు. అవసరమైతే ట్రంప్‌తో పోరాడేందుకు సిద్ధమేనంటూ మమ్దానీ చేసిన వ్యాఖ్యను 'ప్రమాదకరమైన ప్రకటన'గా అభివర్ణించారు. 'ఆయనకు వాషింగ్టన్ అంటే పెద్దగా గౌరవం లేదు. ఆయన వాషింగ్టన్‌ను గౌరవించని పక్షంలో బాధ్యతల నిర్వహణలో విజయం సాధించలేరు' అని ఫాక్స్ న్యూస్ ప్రతినిధి బ్రెట్ బయర్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. 'ఆయన విజయం సాధించాలని నేను కోరుకుంటున్నాను.

# హైదరాబాద్‌లో పట్టపగలే కత్తులతో నరికి రౌడీ షీటర్ హత్య



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 6**

ట్రాన్స్‌జెండర్‌ను అత్యాచారం చేసి డబ్బు చెల్లించే విషయంలో స్నేహితుల మధ్య గొడవ జరిగి హత్య జగద్గిరిగుట్ట ప్రాంతంలో ఓ ట్రాన్స్‌జెండర్‌ను 15 రోజుల క్రితం నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి అత్యాచారం చేసిన రోషన్ సింగ్(25), మరో ఆరుగురు మిత్రులు డబ్బు చెల్లింపు విషయంలో గొడవ జరగగా వీరిపై బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో ట్రాన్స్‌జెండర్ ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసిన పోలీసులు ట్రాన్స్‌జెండర్‌ను తమపై కేసు పెట్టమని బాలశౌ రెడ్డి ఉసిగొల్పాడని, అతన్ని ఎలాగైనా చంపేస్తానని స్నేహితులతో చెప్పిన రోషన్ సింగ్ ఇది కాస్త తన చెవిలో పడడంతో వాడు నన్ను చంపడమేంటి నేనే వాడిని చంపుతానని పగబట్టిన బాలశౌ రెడ్డిబుధవారం సాయంత్రం మద్యం తాగి జగద్గిరిగుట్ట బస్టాండ్ వద్దకు వచ్చిన రోషన్ సింగ్, బాలశౌ రెడ్డి, అతని స్నేహితులు ఆదిల్, మహమ్మద్‌ఈ సందర్భంలో ఇద్దరి మధ్య గొడవ జరగగా.. రోషన్ సింగ్ చేతులను వెనక నుండి పట్టుకున్న మహమ్మద్.. అతన్ని దారుణంగా కత్తితో పొడిచి పారిపోయిన బాలశౌ రెడ్డి తీవ్ర గాయాలతో గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన రోషన్ సింగ్ కేసు నమోదు చేసుకొని నిందితుల కోసం గాలిస్తున్న పోలీసులు మృతుడు రోషన్ సింగ్, నిందితులు బాలశౌ రెడ్డి, ఆదిల్, మహమ్మద్‌లపై ఇప్పటికే పలు కేసులు ఉన్నాయని తెలిపిన పోలీసులు.

# మందు బాబులకు బ్యాడ్ న్యూస్.. 4 రోజులు పాటు వైన్స్‌లు బంద్!.. ఎందుకంటే?




**హైదర్ బాద్ నివాస్ న్యూస్ అక్టోబర్, 6**

వైన్ షాప్ లు బంద్ ప్రియులకు ఇదో బ్యాడ్ న్యూస్ అనే చెప్పాలి, ఎందుకంటే నాలుగు రోజుల పాటు మద్యం షాపులు మూతబడనున్నాయి. రాష్ట్రంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో ఆ నియోజకవర్గ పరిధిలోని అన్ని వైన్స్, బార్లు, మద్యం షాపులు, కల్లు దుకాణాలు, రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్‌లు అన్ని నాలుగు రోజులపాటు మూతబడనున్నాయి. జూబ్లీహిల్స్‌లో ఉపఎన్నికల వేళ కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ఈనెల 11న పోలింగ్ జరగనుండగా, ఎన్నికల నిబంధనల ప్రకారం ఆ నియోజకవర్గంలో మద్యం అమ్మకాలపై తాత్కాలిక ఆంక్షలు అమల్లోకి రానున్నాయి. ఎక్సైజ్ శాఖ ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. వివరాల్లోకి వెళితే నవంబర్ 9వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని అన్ని వైన్స్, బార్లు, మద్యం షాపులు, కల్లు దుకాణాలు, రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్‌లు (స్టార్ హోటళ్లలోని బార్‌లు, రిజిస్టర్డ్ క్లబ్‌లతో సహా)పూర్తిగా మూసివేయాల్సి ఉంటుంది. ఈ ఆంక్షలు నవంబర్ 12వ తేదీ వరకు కొనసాగనున్నాయి. పోలింగ్ ముగిసిన మరుసటి రోజు నుంచి మాత్రమే మద్యం విక్రయాలను తిరిగి అనుమతించనున్నారు అధికారులు. ఇక నవంబర్ 14న ఓట్ల లెక్కింపు జరగనుండటంతో ఆ రోజున కూడా మద్యం విక్రయాలపై నిషేధం విధించనున్నారు. మొత్తం మీద పోలింగ్‌కు ముందు, పోలింగ్ రోజు, లెక్కింపు రోజు.. ఈ మూడు దశల్లో జూబ్లీహిల్స్‌లో మద్యం దుకాణాలు తాత్కాలికంగా బంద్ కానున్నాయి. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా.. ప్రశాంత వాతావరణం నెలకొనేలా ఈ చర్యలు తీసుకున్నట్లు ఎక్సైజ్ శాఖ తెలిపింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రక్రియ నవంబర్ 16నాటికి పూర్తికానుంది. జూన్ నెలలో బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఖాళీ అయిన స్థానాన్ని భర్తీ చేయడానికి జరుగుతోంది. ఈసారి జూబ్లీహిల్స్‌లో త్రికోణ పోటీ నెలకొననుందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. బీఆర్ఎస్ తరపున మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత పోటీచేస్తుండగా, కాంగ్రెస్ పార్టీ నవీన్ యాదవ్‌ను, బీజేపీ లంకా దీపక్ రెడ్డిని అభ్యర్థులుగా నిలిపింది.

దీపక్ రెడ్డి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఈ నియోజకవర్గం నుంచి పోటీచేసి ఓటమి చవిచూశారు. ఇక అసదుద్దీన్ ఓవైసీ ఆధ్వర్యంలోని ఆల్ ఇండియా మజ్లిస్–ఇ–ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (AIMIM) ఈసారి కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించింది.

# మండల జానకి రామయ్య మృతి పట్ల సంతాపం తెలిపిన పాడిరైతు

కృష్ణాజిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 6 విజయ డెయిరీ (కృష్ణా జిల్లా పాల సంఘం) చైర్మన్‌గా 27 సంవత్సరాల పాటు సుదీర్ఘకాలం పనిచేసి, పాడి రైతులకు ఆర్థిక భరోసా కల్పించిన మండవ జానకి రామయ్య మృతి పట్ల సంతాపం తెలియజేస్తున్నాను. పాడి రైతులు నేటికీ గౌరవించే జానకి రామయ్య సేవలు చిరస్మరణీయం. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ...నారా లోకేష్, విద్య, ఐటి శాఖల మంత్రి.



# చీమలకు భయపడి మహిళ ఆత్మహత్య..!!??



నివాస్ న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ పీఎస్ పరిధిలోని నవ్య హెూమ్స్ కాలనీలో చీమలకు భయపడి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న చిందం మనీషా(25) మనీషాకు చిన్నప్పటి నుండి చీమలు అంటే భయం మైర్మోకోఫోబియా వ్యాధి ఉన్నట్లు తెలిపిన సీఐ నరేష్ శ్రీకాంత్ ను 2022లో మనీషా వివాహం చేసుకోగా, అన్నికా(3) కూతురు కూడా ఉంది.. భర్త డ్యూటీకి వెళ్ళిన సమయంలో ఇంట్లో ఫ్యానుకు చీరతో ఉరివేసుకొని మనీషా బలవన్మరణం

ఐయాం సారీ అన్ని జాగ్రత్త.. అన్నవరం, తిరుపతి హుండీలో రూ.1116 వేయాలని అలాగే ఎల్లమ్మకు ఒడిబియ్యం పోయడం మరిచిపోకండి అంటూ రాసిన లేఖ ఘటనాస్థలంలో లభ్యం.. ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

# దివ్యాంగులకు ఉచితంగా త్రీవీలర్ మోటారు సైకిళ్లు. ఈ నెల 25 వరకు దరఖాస్తుల ఆహ్వానం



అమరావతి నివాస్ న్యూస్ నవంబర్ 6

రాష్ట్రంలోని అర్హులైన దివ్యాంగులకు ఉచితంగా 1750 రెట్రోఫిట్ త్రీ వీలర్ మోటారు సైకిళ్లను అందజేస్తామని అందజేస్తామన మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి తెలిపారు. ఈ నెల 25 లోపు www.apdas-cac.ap.gov.in వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.'డ్రైవింగ్ లైసెన్స్ ఉండి, రెగ్యులర్ డిగ్రీ, ఆపై ఉన్నతవిద్య చదువుతున్న విద్యా ర్థులు, పదో తరగతి ఉత్తీర్ణులై స్వయం ఉపాధితో జీవించేవారు, 18 నుంచి 45 ఏళ్ల లోపు ఉండి 70 శాతం అంగవైకల్యం ఉన్న వారు దరఖాస్తు చేసు కొనేందుకు అర్హులు” అని మంత్రి స్వామి వెల్లడించారు...

# బాబూరావు ఆశయ సాధనకు కృషి

తాడేపల్లిగూడెం : ఉద్యోగాన్ని, ఉపాధిని వదులుకుని, కార్మికుల కోసం, సోషలిజం కోసం తుదిశ్వాస విడిచే వరకు కట్టుబడి పని చేసిన చింతకాయల బాబూరావు ధన్యజీవి అని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు అన్నారు. బాబూరావు సంస్మరణ సభ గురువారం స్థానిక కాపు కల్యాణ మండపంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్వి.గోపాలన్ అధ్యక్షతన జరిగింది. తొలుత బాబూరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాఘవులు మాట్లాడుతూ.. సోషలిజం అనే పనిని బాబూరావు మనకు ఇచ్చి వెళ్లారని, ఆయన ఆశయాన్ని మనందరం ముందుకు తీసుకువెళ్లాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ%ొ% కార్మికులను సమీకరించి, వర్గ పోరాటం చేయడంలో ఏనాడు బాబూరావు రాజీ పడలేదన్నారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. బాబూరావు భౌతికకాయాన్ని పరిశోధన నిమిత్తం మెడికల్ కళాశాలకు అప్పగించడం గర్వకారణమని, వారి కుటుంబాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. సిపిఎం రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం, మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ, సామాజికవేత్త డివిఎస్.వర్మ మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిరంతరం బాబూరావు పరితపించేవారని కొనియాడారు.

# రోడ్డు ప్రమాదల నివారణ పై యూనిసెఫ్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో పాల్గొన్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.



హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 6

రోడ్డు ప్రమాదాల నివారణ.రోడ్డు భద్రత అంశాల పై స్కూల్స్ కాలేజీ లో వశ రచన నిర్వహించలని సూచించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గారు అదేవిధంగా గ్రామ పట్టణ లలో రోడ్డు ప్రమాదలపై అవైరనెస్ కలిపించే విధంగా కరపత్రాలు వీడుదాలతోపాటు ర్యాలీలు నిర్వహించాలని రవాణా శాఖ అధికారులకు అదేశించడం జరిగింది. ఈ కార్యక్రమం వివిధ జిల్లాల RTA డైరెక్టర్ లు మరియు ములుగు జిల్లా RTA డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్ పాల్గొనడం జరిగింది..

# బలవంతపు భూసేకరణ ఆపాలి



నివాస్ న్యూస్ ప్రతినిధి

రొద్దం (శ్రీ సత్యసాయి జిల్లా) : సోలార్ విద్యుదుత్పత్తి కోసం రైతుల నుంచి బలవంతంగా భూములు లాక్కోవద్దని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు డిమాండ్ చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా రొద్దం మండలంలోని కొగిర గ్రామంలో గురువారం వ్యవసాయ కార్మికసంఘం నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా సోలార్ కోసం భూములు కోల్పోతున్న రైతులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం దడాల సుబ్బారావు మాట్లాడుతూ సోలార్, ఎరో స్పెస్, సెజ్‌ల పేరుతో జిల్లాలో వేలాది ఎకరాల భూమిని తీసుకుని గత ప్రభుత్వాలు ఒక్క పరిశ్రమైనా పెట్టకుండా రైతులను మోసం చేశాయన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం కూడా ఇదే పద్ధతిని అవలంభిస్తోందని వివరించారు. సోలార్ విద్యుదుత్పత్తి ఏర్పాటు పేరుతో భూసేకరణ చేపట్టిందని, ఎకరాకు రూ. 30 వేలు ప్రకారం 30 సంవత్సరాల వరకు లీజు పద్ధతి తీసుకొంటామని నమ్మబలుకుతూ రైతులను మభ్యపెట్టేందుకు సిద్ధమవుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాల నిర్ణయాల వల్ల రైతులు తమ భూముల్లోనే కూలీలుగా మారుతారన్నారు. ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తే వారికి వ్యవసాయ కార్మిక సంఘం అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరంగి ప్రవీణ్ కుమార్, అధ్యక్షులు వెంకటేష్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న, అధ్యక్షులు హరి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్, జిల్లా కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్మృతివనం నిర్వహణపై విధాన పత్రం విడుదల చేయాలి



నివాస్ న్యూస్ ప్రతినిధి

విజయవాడ : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్మృతివనం నిర్వహణపై టిడిపి కూటమి ప్రభుత్వం విధాన పత్రం విడుదల చేయాలని కోరుతూ దళిత, గిరిజన సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం తీర్మానించింది. స్మృతివనం నిర్వహణకు నిధులు కేటాయించి ఖర్చు చేయాలని, అభివృద్ధి కమిటీలో అధికారులతోపాటు పౌర సంస్థల ప్రతినిధులకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరింది. స్మృతివనానికి నిధులు కేటాయించి, అభివృద్ధి చేయాలని, దీనిని వ్యాపార దృష్టితో కాకుండా పర్యాటక ప్రదేశంగా చూడాలని కోరుతూ దళిత, గిరిజన, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం నగరంలోని బాలోత్సవ్ భవన్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అండ్ర మాల్యాద్రి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో దళిత్ శోషన్ ముక్తి మంచ్ (డిఎస్ఎంఎం) జాతీయ నాయకులు వి.శ్రీనివాసరావు మాట్లాడారు. నిధులు మంజూరు చేసి విద్యా, వైజ్ఞానిక భాండాగారంగా స్మృతివనాన్ని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకు సమగ్ర ప్రణాళికను ప్రకటించాలన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ విషయంలో పూర్తి నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. మాల్యాద్రి మాట్లాడుతూ అంబేద్కర్ స్మృతివనం నిర్వహణలో పౌర సంస్థలను భాగస్వాములను చేయాలని డిమాండ్ చేశారు. జై భీమ్ భారత్ పార్టీ అధికార ప్రతినిధి వై.కొండలరావు మాట్లాడుతూ ఈనెల 26న రాజ్యాంగ దినోత్సవం నాడు 'చలో డాక్టర్ అంబేద్కర్ స్మృతివనం'నకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. సమతా సైనిక్ దళ్ మహిళా రాష్ట్ర అధ్యక్షులు శ్వేత మాట్లాడుతూ.. స్మృతివనం పరిరక్షణకు ఐక్యంగా పోరాడాలన్నారు. దళిత, అభ్యుదయ సంఘం నాయకులు వై.నరసింహారావు మాట్లాడుతూ%ొ% స్మృతివనం నిర్వహణను టిడిపి కూటమి ప్రభుత్వం పూర్తిగా గాలికి వదిలేసిందని విమర్శించారు. ద బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి వై.అశోక్‌కుమార్ మాట్లాడుతూ.. విగ్రహ నిర్వహణను ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి జి.క్రాంతికుమార్ మాట్లాడుతూ స్మృతివనం అభివృద్ధికి రాజకీయాలకతీతంగా ఐక్యంగా పోరాడాలన్నారు. దళిత, గిరిజన, ప్రజాసంఘాల నాయకులు కె.ప్రభాకరరావు, పి.నాగకుమార్, రవిబాబు, నాగేశ్వరరావు, ఎంవి.ఆంజనేయులు, జి.నటరాజు తదితరులు మాట్లాడారు. స్మృతివనం అభివృద్ధిపై మంత్రులు, అధికారులకు ఐక్యంగా వినతిపత్రాలు అందజేయాలన్నారు.

# మరణంలో మార్క్ ఉండాలి అని చూసుకున్న యువకుడు



విశాఖ జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 6

వైజాగ్ రూమ్ అద్దెకు తీసుకుని.. హీలియం గ్యాస్ బండ తెచ్చుకున్న యువకుడు.. ఆపై..

ఆ యువకుడు సి ఏ కావాలని కలలుగన్నాడు. కానీ ఇటీవలి ఫలితాల్లో ఫెయిల్యూర్‌తో తీవ్ర మనస్తాపం చెందాడు. అంతే కాదు మరణంలోనూ.. తన మార్క్ ఉండేలా చూసుకున్నాడు. ఆ చావు కూడా నొప్పి లేకుండా ఉండాలనుకున్నాడు..! సూసైడ్ టెండెన్సీ ఎప్పుడైతే బుర్రలోకి వచ్చిందో ఆ ఆలోచనల్ని అదుపుచేసుకోలేకపోయాడు. చివరికి హీలియం గ్యాస్ పీల్చి ప్రాణాలు వదిలాడు.

చనిపోవడానికి ముందు సి ఎ పరీక్షల్లో కచ్చితంగా పాస్ అవుతానని తల్లిదండ్రులకు చెప్పాడు విశాఖపట్నానికి చెందిన అఖిల్. కానీ ఫలితాల్లో మాత్రం అతనికి నిరాశే ఎదురైంది. దీంతో గుంటూరు వెళుతున్నానని చెప్పి వెళ్లిన యువకుడు.. స్థానికంగా ఓ రూమ్ అద్దెకి తీసుకున్నాడు. %జూ% ఫలితాలు అనుకున్నట్లుగా రాకపోవడంతో చనిపోదాం అనుకున్నాడు. తలకు ప్లాస్టిక్ కవర్ చుట్టుకుని.. సిలిండర్ నుంచి ప్లాస్టిక్ పైపుతో కవర్‌లోకి గ్యాస్ వచ్చేలా చేసి.. ఆ తర్వాత

మెడచుట్టూ ప్లాస్టర్ వేసుకున్నాడు. ఆతర్వాత సిలిండర్ ఆన్ చేసి హీలియం గ్యాస్ పీల్చి చనిపోయాడు. రూమ్‌లో నుంచి గ్యాస్ వాసన రావడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు స్థానికులు. స్థానికుల ఫిర్యాదుతో తలుపులు పగలగొట్టిన లోపలికి వెళ్లేసరికి ప్రాణాలు కోల్పోయాడు అఖిల్. మృతదేహం పోస్టుమార్టం కోసం కేజీహెచ్‌కి తరలించారు. తల్లిదండ్రులను మోసం చేశానని, తనకు బతికే అర్హత లేదని సూసైడ్ నోట్ రాశాడు.

గాలి కంటే తేలికైనది హీలియం గ్యాస్. దీనిని బెలూన్లు నింపేందుకు వినియోగిస్తారు. దీనికి ఎలాంటి వాసన ఉండదు. మామూలుగా అయితే హీలియం గ్యాస్ ప్రమాదకరం కాదు. కానీ ఆక్సిజన్ ప్లేస్‌ను హీలియంతో రీప్లేస్ చేస్తే ప్రాణాంతకం. బ్రెయిన్ మొద్దుబారి స్పృహ కోల్పోయి.. మృత్యువుకి చేరువవుతారు.

హీలియం గ్యాస్ పీల్చుకోవడం వల్ల నొప్పి లేకుండా చనిపోవచ్చని ఆలోచనతో, దాన్ని పీల్చి కొందరు సూసైడ్ చేసుకుంటారు. కానీ హీలియం గ్యాస్ పీలిస్తే,

చనిపోయేటప్పుడు ఎలాంటి నొప్పి ఉండదా అంటే ఎంతో కొంత పెయిన్ ఉంటుందని డాక్టర్లు చెబుతున్నారు. బెలూన్ నుంచి హీలియం గ్యాస్ పీల్చి, మాట్లాడితే గొంతు మారిపోతుంది. తమాషాగా ఉంటుంది. అమెరికాలో మొదలైన ఈ ట్రెండ్, ఇండియాకు కూడా పాకింది. మన దేశంలో కూడా సెలబ్రిటీలు హీలియం గ్యాస్ పీల్చి, మాట్లాడుతూ ఫన్ క్రియేట్ చేస్తున్నారు. అయితే ఇప్పుడు ఈ సరదా కాస్తా%ొ%చివరకు ప్రాణాల మీదకు తెచ్చేదాకా పోతోంది. హీలియం గ్యాస్ పీల్చి సూసైడ్ చేసుకునేదాకా వెళ్తున్నారు.

# అపార్ట్‌మెంట్లో ఇద్దరమ్మాయిలు, ఇద్దరబ్బాయిలు.. ఫుల్లుగా డ్రగ్స్ తీసుకుని పడుకున్నారు.. ఆ తర్వాత.




హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 6

మత్తు ప్రాణాలు తీస్తుంది.. దాని జోలికి వెళ్తుద్దు.. మీతో పాటు.. మీ కుటుంబాన్ని కూడా బజారున పడేస్తుంది.. బంగారం లాంటి భవిష్యత్తును ఆగం చేసుకోవద్దు.. అంటూ ఎన్నిసార్లు చెప్పినా.. కొందరు పెడచెవిన పెడుతూ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. ఇంకా మరికొందరైతే.. ఏకంగా ప్రాణాలు కూడా తీసుకుంటున్నారు.బి

మత్తు ప్రాణాలు తీస్తుంది.. దాని జోలికి వెళ్తుద్దు.. మీతో పాటు.. మీ కుటుంబాన్ని కూడా బజారున పడేస్తుంది.. బంగారం లాంటి భవిష్యత్తును ఆగం చేసుకోవద్దు.. అంటూ ఎన్నిసార్లు చెప్పినా.. కొందరు పెడచెవిన పెడుతూ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. ఇంకా మరికొందరైతే.. ఏకంగా ప్రాణాలు కూడా తీసుకుంటున్నారు. తాజాగా.. ఓ యువకుడు డ్రగ్స్ ఓవర్ డోస్‌తో మృతి చెందడం కలకలం రేపింది.. మరో యువతి అపస్మారక స్థితిలోకి వెళ్లింది. ఈ షాకింగ్ ఘటన హైదరాబాద్ రాజేంద్రనగర్‌లో కలకలం రేపింది.. మోతాదుకు మించి డ్రగ్స్ తీసుకోవడంతో ఓ యువకుడు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధి శివరాంపల్లి కెన్వర్త్ అపార్ట్మెంట్ ఫ్లాట్ నెంబర్ 805 లో గత కొంతకాలంగా అహ్మద్ అలీ అతని స్నేహితుడు.. మరో ఇద్దరు యువతులు లివింగ్ రిలేషన్షిప్ లో నివసిస్తున్నారు. గతరాత్రి అహ్మద్ అలీ (28) అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో వెంటనే ఈ విషయాన్ని గమనించిన స్థానికులు రాజేంద్రనగర్ పోలీసులకు సమాచారం అందించారు పోలీసుల సంఘటన స్థలానికి చేరుకునే వరకు అహ్మద్ అలీ మృతి చెంది ఉన్నాడు.. మరో యువతి అపస్మారక స్థితిలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

విచారణలో భాగంగా గత రాత్రి అహ్మద్ అలీతోపాటు మరో యువకుడు ఇద్దరు యువతులు డ్రగ్స్ పార్టీ నిర్వహించుకున్నట్లుగా పోలీసులు తెలుసుకున్నారు. అధికంగా డ్రగ్స్ వాడడం వల్లే అహ్మద్ అలీ మృతి చెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు..

అనుమానాస్పద మృతికి కింద కేసు నమోదు చేసిన రాజేంద్ర నగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అహ్మద్ అలీ మొబైల్ టెక్నీషిషన్ పనిచేస్తున్నాడు. అపార్టెంట్‌మెంట్‌లో డ్రగ్స్ సేవించిన అలీ, మరో యువతి.. ఆ తర్వాత అపస్మారక స్థితిలోకి వెళ్లినట్లు పోలీసులు తెలిపారు.బి

ఇదిలాఉంటే.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో డ్రగ్స్ మాఫియాపై పోలీసులు ఉక్కుపాదం మోపింది. పోలీసులు, ఎక్సైజ్ శాఖ రౌండ్ ది క్లాక్ నిఘా పెట్టి పెడ్లర్ల భరతం పడుతున్నారు. అంతేకాకుండా.. డ్రగ్స్ తీసుకుంటున్న వారిని కూడా గుర్తించి కౌన్సెలింగ్ ఇస్తున్నారు.. ఈ క్రమంలో యువకుడు మృతిచెందడం కలకలం రేపింది.

# మాలపాటి భానుచందర్ మృతికి సంతాప తెలియజేసిన ఐటీ శాఖ మంత్రి

ఆంధ్రప్రదేశ్ నివాస్ నవంబర్ 6

రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు మరియు మాలేపాటి రవీంద్ర నాయుడు కుమారుడు మాలేపాటి భానుచందర్ ల మృతికి సంతాపంతెలుపుతూ.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య,ఐటీ శాఖ మాత్యులు శ్రీ నారా లోకేష్

